ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

బుధవారం 02 -04- 2025 | సంపుటి: 27 సంచిక: 11 | Wednesday 02 -04- 2025 | Vol.No 27 Issue No .11 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం



మిగతా 2లో..

- భారీగా చెలరేగిన మంటలు.... అలముకున్న పొగ
- 17మంది మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

అహ్మదాబాద్,ఏప్రిల్1 : గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు- చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాకర్టీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళ వారం ఉదయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంట లను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ.. ' రోజు

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



మిగతా 2లో..

హైదరాబాద్,ఏప్రిల్1 :హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్య క్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివా లయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెం ట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు ప్రధాని మోడీతో భేటీ



మిగతా 2లో..

న్యూఢిల్లీ,ఏప్రిల్1 : చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంల్ నేతలతో కేసీఆర్ చర్చ




మిగతా 2లో..

గజ్వేల్,ఏప్రిల్1 : కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్1 : 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూ లిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గి నట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హత మవుతున్నారు. ఈ నేపథ్యంలో మావో యిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా



మిగతా 2లో..

స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావ జాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందు లో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించ డానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలు రాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలం బిస్తోంది. మావోయిస్టుల హింస, భావజా లాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించ డానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశం లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం.. 2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

- మోదీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



మిగతా 2లో..

నల్లగొండ,ఏప్రిల్1: పేద ప్రజల ఆహార భద్రతను మెరుగు పరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- పచ్చివడ్ల పంటను అమ్ముకొవద్దు తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 2లో..

సిద్దిపేట,మార్చి31 :అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిది ్దపేట జిల్లాలోని హుస్నాబాద్



## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



మిగతా 2లో..

హైదరాబాద్,ఏప్రిల్1 : సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేం దుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం

## మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

- 2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు

న్యూఢిల్లీ,ఏప్రిల్1 : మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగు తోంది. శుక్రవారం భూకంపం సంభవి ంచిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొల గించినా కొద్ది మృత దేహాలు బయటప డుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడిం చింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521



మిగతా 2లో..

మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



మిగతా 2లో..

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

- రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



మిగతా 2లో..

హైదరాబాద్, ఏపిర్ల్1 : త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన

## ప్రజలే ముందు.. తరువాతే మిగతా పనులు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఏపిలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్ప వారసత్వంగా వచ్చిపడింది
- కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు



మిగతా 2లో..

బాపట్ల,ఏప్రిల్1 : ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ

## ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

- కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి,ఏప్రిల్1 :ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతు న్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవ త్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్



మిగతా 2లో..

సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

వరకు పార్టీ కమిటీలు వేసి.ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహి స్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షిం చారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

నేతలకు కేబినెట్‌లో ప్రాతినిథ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిథ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు

విజయవాడ,ఏప్రిల్1 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు- ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు- సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్‌తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-oది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

హైదరాబాద్, ఏప్రిల్1: కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉందని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## ప్రజలే ముందు.. తరవాతే మిగతా పనులు

బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటపుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కఅషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు. అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమ వుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు- దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరో వైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యక లాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్మూకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## జర్మన్ యువతిపై అత్యాచారం

### పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం

హైదరాబాద్,ఏప్రిల్1:హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## విదేశీ యువతిపై అత్యాచారం దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్, ఏపిల్1 : రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతు న్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు.

## ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు- చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

# సంపాదకీయం

## సంక్షేమం పేరుతో..దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు.. ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్దం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పులు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిషంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

---

మహిళలు మౌనం వీడి ధైర్యంగా
పోలీసులకు ఫిర్యాదు చేయండి
ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి
మౌనం వీడితే మహిళా గెలిచినట్లే,
మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు
సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి
సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది (03/2025) మార్చి నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు
సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా
జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా
ఈవెటీజర్స్ 48 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది
48 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింద
షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 235 సార్లు సందర్శించడం జరిగింది
షీ టీమ్స్ (47) వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది
సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది

# మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఏప్రిల్ 1: సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. సందర్భంగాపోలీస్కమిషనర్ మాట్లాడుతమహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.ఫోక్ షో లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్దిపేట భరోసా సెంటర్ మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుందిభరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారులిలిస్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లోలి గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు మార్చి నెలలో 24 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి (21) కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు

# అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయం

**- మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ): అంతిమ సంస్కారానికి ఆర్థిక సహకారం అందజేశామని మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో ఏ గ్రామంలోనైనా మరణించిన సమాచారం తెలిపిన వెంటనే ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహకారం అందజేస్తామని స్పష్టం చేశారు. కుల మతాలకు అతీతంగా అంత్యక్రియలకు ఆర్థిక సహకారం అందజేస్తామని తెలిపారు. మంగళవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో మ్యాతరి లాలు ఆకస్మికంగా మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో పట్లూరు మాజీ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లముసలి అశోక్ మైనారిటీ మండల అధ్యక్షులు షఫీ మాజీ ఎంపీటీసీ అంజయ్య నాయకులు బాలేష్ వికాస్ ప్రవీణ్ నర్సిములు సుభాష్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీరుస్తున్న దయామయుడు కొమ్ము కృష్ణ!!

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- నందిగామలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే
- చన్నీటితో దాహార్తి తీర్చుకుంటున్న వాహన దారులు,ప్రజలు
- ప్రజల దాహార్తి తీరుస్తున్న కొమ్ము కృష్ణను అభినందించిన ఎమ్మెల్యే



నందిగామ,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): ప్రచండ భానుని తాపానికి జనం అతలాకుతలామవుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీరుస్తున్న దయామయుడు కొమ్ము కృష్ణ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణకు కితాబు ఇచ్చారు.ప్రచండ భానుని తాపానికి జనం అతలాకుతలామవుతున్న నేపథ్యం లో నందిగామ మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ తన సొంత ఖర్చులు వెచ్చించి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాని మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలివేంద్రం ద్వార ఎంతోమంది బాటసారులకు, పనులపై కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు,కార్మికులకు,కర్షకులకు. వాహన దారులకు,ప్రయాణికులకు చలివేంద్రం ద్వార దాహార్తి తీర్చే మేలు జరుగుతున్నారు.పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవ చేస్తున్న వారికి ప్రజలు తప్పక ఆదరిస్తారని కృష్ణ సేవలను మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ ఎస్ఐ గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,కుమార్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు,బిజెపి నాయకులు అశోక్ గౌడ్,పిట్టల రాములు,నవపేట్ రవీందర్ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాతలావత్ శ్రీను, శివగళ్ళ సుమన్,ఏకుల అంజయ్య, ఎర్రగారి రమేష్,సారా వెంకటేష్‌గౌడ్,ఏపూరి ఆనందం,మహేష్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ -01 ( విజన్ ఆంధ్ర ): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేటి నుండి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం....

## –మునిసిపల్లి కుమార్ గౌడ్
## – ములుగు డిసిసి స్పోక్స్ పర్సన్



ములుగు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మునిసిపల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం చేసిందని. ఈ పథకంతో పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్న ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానీకే దక్కుతుందని , దీనితో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల పక్షపాతి పార్టీగా మరొకసారి రుజువైందని అన్నారు . చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న క్రమంలో నేటి నుండి ఈ పథకం కూడా అమలులోకి తెచ్చిందని కొనియాడారు. ఇది రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదిన కానుకగా అభివర్ణిం చారు. గతంలో పిడిఎఫ్ బియ్యాన్ని మిల్లర్లు రీసైక్లింగ్ చేసి కోట్ల రూపాయలు దోపిడీ చేశారు దానిలో గత ప్రభుత్వానికి వాటా ఉంటేనే వారిని అంతగా ప్రోత్సహించింది అని విమర్శించారు.


# తెలంగాణకు రేషన్ బియ్యం ఇచ్చేది మోడీ ప్రభుత్వమే....

## ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు సిరికొండ బలరాం.




ములుగు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్రంలో కార్యాలయంలో ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు దాదాపుగా 11 సంవత్సరాల కాలం వరకు దారిద్ర రేఖకు దిగిన ఉన్న ప్రజలందరికీ దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని అన్నారు .తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం చాలా మంచి ఉపయోగకరమని అన్నారు. కానీ ఆ సన్నబియ్యన్ని ఇస్తున్నది కేంద్రంలో ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఇస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సొమ్మొకరిది సోకు కోరిది అనే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ జోహార్ లాల్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్ ,జిల్లా నాయకులు మండల లవన్ కుమార్, గాధం కుమారస్వామి ,జిల్లా కార్యాలయ కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు, బీజేవైఎం జిల్లా నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, లకవత్ రాజ్ కుమార్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# నగరంలోని 31 వ డివిజన్ లోని రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణీ



నిజామాబాద్ , ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): జిల్లా కేంద్రంలోని 31 వ డివిజన్లో ఉన్న రేషన్ షాపులో మాజీ కార్పొరేటర్, ఎంఐఎం పార్టీ నాయకులు మునవర్ ఆలీ ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియాన్ని పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ఉగాది కానుకగా ప్రజలకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మునవర్ ఆలీ మాట్లాడుతూ గత నెల వరకు నాసిరకం దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేసిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉగాది రంజాన్ పండగల సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు



మధిర ఆర్సి ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం వేయడం ప్రభుత్వం విరమించుకోవాలి, ప్రభుత్వ భూములను కాపాడాలని ఇట్లాంటి భూములను ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకొని ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగించాలి తప్ప, ప్రభుత్వం వాటి నీ అలవా సలవాలగా అమ్ముకోవటం మానేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇట్లాంటి వేలం పాటలను ఆపడం కోసం పోరాటాలను నిర్వహించే నాయకులను , నిర్బంధాల ద్వారా ఆపలేరని,ఎప్పటికైనా యూనివర్సిటీ భూములను అమ్మటాని మానుకోవాలని డిమాండ్ చేసింది. అరెస్టు చేసి మాదిరి టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, టౌన్ కమిటీ సభ్యులు పాపినేని రామ నరసయ్య, వడ్రాణపు మధు నాయకులను తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో పేద ప్రజల జీవితాల్లో సంతోషాలు

**- మూడున్నర కోట్ల మందికి అన్నం పెట్టే ఈ పథకం చారిత్రాత్మకం**
**యావత్ భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం**



మధిర ఆర్సి,ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు వరి బియ్యం దొరికితేనే పండగ. కానీ ఇప్పుడు సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజల జీవితాల్లో ప్రతిరోజు పండుగను తీసుకొచ్చింది తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ అని కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు. స్థానిక మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను బీపీ నాయక్ సందర్శించారు. పటిష్టమైన సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండగ పూట పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్ప నిర్ణయంతో ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు, మిగతా మంత్రుల చేతుల మీదగా రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతిగా మరోసారి నిరూపించుకుంది. అంత్యోదయ రేషన్ కార్డుదారులకు 35 కేజీలు, మిగతా వారికి తల ఆరు కేజీల చొప్పున రాష్ట్రంలో 85 శాతం మంది తెలంగాణ ప్రజల కడుపు నింపుతున్న ఈ బృహత్కార పథకం చారిత్రాత్మకమని కొనియాడారు. ఆహార భద్రత పథకం, రేషన్ సరఫరా పథకం, ప్రజలకు 1.90 పైసలకే కిలో బియ్యం లాంటి అనేక సంస్కరణలతో పాటు ఉచిత సన్న బియ్యం పంపిణీ కూడా చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. గత కెసిఆర్ పాలనలో నాణ్యమైన రేషన్ బియ్యానికి గతి లేదని, కెసిఆర్ తరచూ మాట్లాడుతూ హంగర్ ఇండెక్స్ లెక్కల ప్రకారం ఆకలి చావుల్లో తెలంగాణ ఉంది అంటూనే పేద ప్రజలకు నాణ్యమైన రేషన్ బియ్యం అందించడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలోనే ప్రతి నెల 11 వేల కోట్లు ఖర్చు అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల బ్రతుకులు మార్చాలి అన్న సంకల్పంతో కడుపునిండా అన్నం పెట్టే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. యావత్ భారత దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మాత్రమే ఉంటుందని బిపి నాయక్ అన్నారు. సన్న ఒడ్లు రైతులకు ప్రోత్సాహకరంగా మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ 500 రూపాయలు ప్రకటించి రైతు బాంధవుడు, దార్శనీకుడిగా రేవంత్ రెడ్డి పేరు ప్రఖ్యాతలు గడిచారని అన్నారు. ప్రతిపక్షాలు పేదలకు అన్నం పెడుతున్న కార్యక్రమం పైన కూడా వివాదాస్పద విమర్శలు చేయడం రాజకీయాల్లో అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. పేద ప్రజలు ఆనందంగా అన్నం తినే భాగ్యాన్ని కూడా ప్రతి పక్షాలు ఓర్వలేకపోతున్నారేమోనని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలు కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జలాభిషేకాలు,హెూమాలతో పవిత్ర బ్రహ్మోత్సవాలు

## -ప్రత్యేక పూజల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి,ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర): సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి కోట మైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగా జలాభిషే కాలు ప్రత్యేక హెూమాలతో పవిత్ర ఉత్సవాలు గురువారం మంగళ వారం రెండవ రోజు కొనసాగాయి.వేద పండితులు కొనమంచిలి ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ప్రాతఃకాల మంటప పూజలు, పారాయణాలు అమ్మవారికి నవ కలశ స్థపనము,భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము చేశారు. అనంతరం అమ్మవారికి జలబిందల అభిషేకము, మహిళల సామూహిక కుంకుమార్చన,తీర్థ ప్రసాద వినియోగం,పేద పారాయణం,మహా విద్యా పారాయణం,పవిత్రంగా హెూమములు,శ్రీ మహాకాళి,మహాలక్ష్మి మహాసరస్వతి,శ్రీ కోట మైసమ్మ అమ్మవారికి ప్రీతిగా బగలాముఖి మంత్ర హెూమము,అనంతరం నీరాజనం, మంత్రపుష్పములు,దర్బారు సేవ,నక్షత్ర హారతి భక్తులకు తీర్థప్రసాదాలు నిర్వాహ కమిటీ ఎండోమెంట్ సిబ్బంది అందజేశారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ కోట మైసమ్మ ఆలయానికి విశిష్ట అతిథిగా వచ్చిన క్రమంలో ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈవో వేణుగోపాలచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మామునూరులో మెరిసిన గ్రూప్ 1 ర్యాంకర్

## వాచ్మెన్ కుమారుడు గ్రూప్ 1 ఆఫీసర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (విజన్ఆంధ్ర): వరంగల్ జిల్లా, ఖిల్లా వరంగల్ మండలం, మాము నూరు కి చెందిన గాలి రాహుల్ ఇటీవల టి జి పి ఎస్ సి విడుదల చేసిన గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ లో 555వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్ 1 ఎస్సీ కేటగిరి లో 23వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. గాలి రాహుల్ 2023-2024లో టీజీపీఎస్సీ నిర్వహిం చిన ఏవో, జే ఏ ఓ ఎక్సమ్లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (జే ఏ ఓ) గా ఎంపిక అయ్యారు. ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపల్ ఆఫీసు లో జే ఏ ఓ గా విధులు నిర్వహిస్తున్నారు. గాలి జయ-రవి కుమార్ దంపతుల చిన్న కుమారుడు రాహుల్ తమ స్వగ్రామం మాము నూరు లో ఎస్ ఎస్ సి వరకు హరికృష్ణ హై స్కూల్ లో చదివి, వరంగల్ లోని సివి రామన్ జూనియర్ కళాశాల లో ఇంటర్ పూర్తి చేసి హన్మకొండ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల లో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి ( లా) చదివారు. తన తండ్రి తమని చాలా కష్టపడి చదివించాడని ,పెట్రోలు పంపు లో పని చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీలో వాచ్మెన గా పని చేశాడని, నిజాం కాలేజీ లో అటెండర్గా పని చేసి తమని పోషించాడని రాహుల్ చెప్పుకొచ్చాడు. తన తండ్రి వాచ్మెన్ గా పనిచేసిన అదే ఉస్మానియా యూనివర్సిటీలో తాను లా చదివి ఈరోజు గ్రూప్1 ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. తన ప్రిపరేషన్ లో తన అన్నయ్య గాలి ఉదయ్ కిరణ్ ఎంతో హెల్ప్ చేశాడని, రాహుల్ చెప్పుకొచ్చారు. ఆర్థికంగా గాని మోరల్ సపోర్ట్ గా గానీ ఎమోషనల్ సపోర్ట్గా గానీ తన అన్న గాలి ఉదయ్ఁ కిరణ్ ఎంతో ఇచ్చాడని రాహుల్ చెప్పుకొచ్చారు. తల్లి గాలి జయ తనని ఎంతో ప్రోత్సహించిందని ఎప్పుడూ వెన్నంటే ఉండి ప్రిపరేషన్లో హెల్ప్ చేసిందని రాహుల్ చెప్పుకొచ్చారు. తన పెద్దనాన్న లా ఫ్యాకల్టీ ,ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ గా పనిచేసిన గాలి వినోద్ కుమార్ తనను సివిల్స్ ప్రిపేర్ అవమని ముందుగా చెప్పారని రాహుల్ చెప్పుకొచ్చారు. గాలి రాహుల్ బంజారాహిల్స్ తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గత మూడు సంవత్సరాలుగా సివిల్స్ ప్రిపేర్ అయ్యారని , తన ఈరోజు ఈ విజయం వెనక తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ పాత్ర యెంతో ఉందని చెప్పుకొచ్చారు. తమ గ్రామం నుండి తమ కుమారుడు రాహుల్ మొట్ట మొదటి గ్రూప్ 1 ఆఫీసర్ గా ఎంపిక అవడం చాలా ఆనందంగా ఉంది అని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాహుల్ చిన్నప్పటినుండి చదువులో ముందుండే వాడని చదువు పట్ల గౌరవం ,ఇష్టంతో కష్టపడి చదివే వాడని క్రమశిక్షణ తో పట్టుదలతో చదివి ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాడని, తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. నేటి యువతకు ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు

# వెన్న నిఖిల్ రెడ్డి విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..



సూర్యాపేట ఏప్రిల్ 01:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వెన్న రవితేజ రెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత భాధాకరమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కాసరబాద్ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రం లో వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్దంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని జగదీష్ రెడ్డి ప్రారంభించారు. నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్న నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీష్ రెడ్డి మాధవిలు, సోదరుడు రవితేజ రెడ్డి లు పాల్గొని నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మది భిక్షం, సవరాల సత్యనారాయణ, తహెర్ పాషా, బూర బాలసైదులు, వల్దాసు జాని, బత్తుల జాని, గాలి సాయి కిరణ్, ఈదుల యాదగిరి, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# స్థానికసంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యాచరణ...



నిజామాబాద్ , ఏప్రిల్ 01( విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని యువజన కాంగ్రెస్ కమిటీ కార్యచరణ చేపట్టింది. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ అధ్యక్షతన మొదటి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగిన తరువాత మొదటిసరి నూతన కార్యవర్గ సమావేశం కాంగ్రెస్ భవన్ లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ లు రంగనాథ్, వెంకట రామారావు లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ లో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతి కార్యక్రమంలో ముందుండాలని అన్నారు..వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని తీర్మానం చేసారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పుడే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందని పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేస్తున్న అభివృద్ధి పనులను అమలు చేస్తున్న పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకొరకు కృషిచేయాలని వారు తెలిపారు.పార్టీ చేపడుతున్న జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శులు విక్కీ యాదవ్ , నరాల నీహార్ ,జిల్లా ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్ , ప్రధానకార్యదర్శులు నరేందర్ గౌడ్,ఆదిత్య పాటిల్ ,ఇర్ఫాన్ ,రాజు గౌడ్ , రాషేద్ ,ముద్దసిర్ నియోజికవర్గ అధ్యక్షులు,మండల అధ్యక్షులు , కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనా...! నియంత పాలనా....!

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్, ఏప్రిల్ 01( విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) భూములు 400 ఎకరాలను అమ్మకానికి పెట్టాడాన్ని నిరసిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ , పాయల్ శంకర్ లు హెచ్ సి యు పరిశీలనకు వెళ్తుండగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల అమ్మకాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మొద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తలలో పెట్టొద్దని విద్యార్థులు, ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం కెసిఆర్ కొకపేట ఆస్తుల తాకట్టు పెడితే రేవంత్ కెసిఆర్ జుట్లే నుండి ఎల్లిండని ఏద్దేవా చేసారు. ఏకంగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెట్టడాన్ని చుస్తే ప్రభుత్వంనికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. రాత్రికి రాత్రే వందల జేసీబీ లతో చెట్ల కూల్చివేతలు చేస్తుంటే అక్కడ ఉన్న మూగజీవుల ఆర్తనాథాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుకులపై నిర్భందాలు విదిస్తూ హౌస్ అరెస్ట్ లు చేస్తూ విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తూ ఒక నియంతల రేవంత్ రెడ్డి వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు భూములు అమ్మొద్దని ప్రజా అవసరాలకు లైబ్రరిలు, హాస్పిటల్, స్కూల్, పార్కులు కట్టాలన్నా కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి రాగానే విలువైన హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న భూములపై కన్నేసి గుంట నక్క మాదిరి వ్యవహరిస్తున్నారు. గుంట నక్కల వ్యవహరిస్తున్న రేవంత్ ఈ రోజు సెంట్రల్ యూనివర్సిటీ భూములు రేపు తెలంగాణను తాకట్టు పెట్టి ఇటలీకి పారిపోతారేమో అని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సెంటు అమ్మిన ఊరుకునేది లేదని ప్రజా ఉద్యమంగా మార్చి సెక్రటేరియట్ ముట్టడిస్తాం అని హెచ్చరిం చారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సందర్శిస్తాం అంటే ఎమ్మెల్యేల పై నిర్భందాలు విదిస్తూ అరెస్ట్ చేయడం చుస్తే ఇది ప్రజాస్వామ్యమా, నియంత పాలనా ! అర్థం కావట్లేదు అన్నారు.

# సన్నబియ్యం పంపిణీ





కాప్రా/కీసర, ఏప్రిల్ 01,(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్. ఏ.ఎస్. రావునగర్ డివిజన్ పరిధిలో ని రేషన్ షాపుల ద్వారా సన్నా బియ్యం పంపిన కార్యక్రమం అత్యంత వైభవంగా మంగళవారం నాడు ప్రారంభించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం నాయకులు మాట్లాడుతు భారతదేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వంకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చామని, తెలంగాణ రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో 86% మందికి ఒకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ రేషన్ కార్డు షాపులలో మరిన్ని నిత్యవసర సరుకులు కాంగ్రెసు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద ప్రజలందరు కడుపునిండా తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. పేద కుటుంబాలకు పోషకాహార భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలోని దొడ్డు బియ్యం పంపిణీలో చాలా అవకతవలు జరిగాయని, కావున దళారుల పాలుకాకుండా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. అధిక నాణ్యత కలిగిన సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుదన్నారు. వచ్చే నెలకు కార్డులు, లబ్ధిదారుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ, సభ్యుల పేర్లు చేర్చడం, అనర్హుల పేర్లు తొలగించడం నిరంతర ప్రక్రియని, ఎవరూ అధైర్యపడవద్దని అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. పాత రేషన్కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు మీ-సేవ కేంద్రాల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికి ఇంకా తమ లాగిన్లోకి రాలేదని, ఈ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే నూతన సభ్యుల పేర్లను చేర్చుతామని ప్రభుత్వం తెలియచేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు. ప్రతి పేదవారి తరుపున, వారి పక్షాన ప్రజా ప్రభుత్వం ఉంటుందన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం. అని అన్నారు 200 యూనిట్లు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 500రూపాయలకె గ్యాస్ సిలెండర్, రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకు శ్రీకాంత్ రెడ్డి, పాకాల రాజన్న, అల్లూరయ్య, సింగం కిరణ్, తాడూరి అనిల్ కుమార్, మామిడి శ్రీనివాస్, మాద వెంకట్ రెడ్డి, భద్రగామ నరసింహ, సందీప్ గౌడ్, చిందం బాల నరసింహ వంశరాజ్, శ్రీనివాస్, స్వామి, సహెబ్, సలీం,మహిళా కార్యకర్తలు తాడూరి ఉషారాణి, భవాని, అంబికా పద్మ , తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్‌లో సన్నబియ్యాన్ని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా ఎస్. సి. సెల్ అద్యక్షులు పత్తీ కుమార్

## కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు కాప్రా డివిజన్ కాంగ్రెస్ అద్యక్షులు నాగ శేషు



కాప్రా/కీసర, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 30 ఆదివారం నాడు తెలుగు నూతన సంవత్సర ఉగాది సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగశేషు అధ్వర్యంలో ఏర్పటు చేసిన కార్యక్రమంలో పాల్గోని ప్రారంభించడం జరిగింది. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి ముతక బియ్యం బదులుగా ఆరు కిలోల సన్న బియ్యాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం పత్తికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 89.73 లక్షల తెల్లరేషకార్డులు ఉండగా, వీటి ద్వారా 2.8 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు. 30 లక్షల కొత్త దరఖాస్తులతో మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరుకుంటుంది. రేషన్ దుకాణాల ద్వారా 3.10 కోట్ల మందికి ఉచిత సరుకు బియ్యం అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు ఈ పథకానికి ప్రభుత్వం ఏటా రూ.10,600 కోట్లు ఖర్చు చేస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు నాగరాజు సతీష్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ జగదీష్ సుమన్ షాబుద్దీన్ ఆరిఫ్ రాజు కమలాకర్ రాజు, నరేందర్ గౌడ్, విటల్ నాయక్, పూర్ణయాదవ్, పడమటి మల్లారెడ్డి, బాబూరావు, ఖాన్ సత్యనారాయ, తదితరులు పాల్గొన్నారు.

# ఫీర్జాదిగూడ దరణీ కాలనీలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణం...

**టౌన్ ప్లానింగ్ టీపీఎస్ సుకన్య ఆధ్వర్యంలో అనుమతులు లేని నిర్మాణాలు..!!**
**అనుమతులు లేని నిర్మాణంలో ఓ రిపోర్టర్ హస్తం...?**
**పట్టించుకోని ఫీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్**




మేడిపల్లి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ధరణీ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. యథేచ్ఛగా అనుమతిని మించి ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా కాలనీల్లో బిల్డింగ్ నిర్మాణానికి ఒకవిధంగా అనుమతులు తీసుకోవటం.. అందుకు విరుద్ధంగా అదనపు అంతస్థుల నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎవరైనా పదేపదే ఫిర్యాదులు చేస్తే తప్ప అధికారులు చర్యలు చేపట్టడం లేదని, అదికూడా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణంలో కొంత భాగాన్ని విరగ్గొట్టి టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెళ్లిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ తర్వాత కొద్ది రోజులు లేదా నెలలకు మళ్లీ యథాస్థానంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండడం గమనార్హం. సెట్ బ్యాక్స్ వదలకుండా భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

టౌన్ ప్లానింగ్ టీపీఎస్ సుకన్య ఆధ్వర్యంలో అనుమతులు లేని నిర్మాణాలు..

ఫీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారి సుకన్య ఆధ్వర్యంలో అమ్యామ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఒకప్రక్క రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కట్టడాలను నియంత్రించడానికి చూస్తుంటే కార్పోరేషన్ కు అదాయం తీసు కరావలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కులతో కుమ్మకై ఆదాయాన్ని గండి కొడుతుందని ప్రజలు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు.

అనుమతులకు విరుద్ధంగా ఉంటే చర్యలు:త్రిలేశ్వర్ రావు,మున్సిపల్ కమిషనర్



అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆ కట్టడం మా దృష్టికి వచ్చింది.వారికి నోటీస్ లు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

### ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి



నిర్మల్ ఎప్రిల్ 1( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం.నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామం లో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని భీమ్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం భీమ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ వైస్ ఎంపిపి విలాస్ ,కుంట పద్మాకర్ ,నెలయిపేట మాజీ సర్పంచ్ సాయన్న ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం !!

- రాష్ట్రవ్యాప్తంగా చౌకదార దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ.
- దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే.
- నందిగామలో ప్రజాప్రభుత్వానికి ప్రజల నీరాజనం






నందిగామ,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరమని,రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై తహసీల్దార్ రాజేశ్వర్,మండల నాయకులతో కలిసి చౌకదార దుకాణం (2)లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీమంతులే కాదు పేదప్రజలు సైతం సన్న బియ్యం తినాలని,ప్రతి పేదవాని కడుపు నిండాలన్నది ప్రజాప్రభుత్వ ఆలోచన అన్నారు.రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నర్సింలు యాదవ్,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి,దేపల్లి కుమారస్వామి గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింహులు,గ్రామ అధ్యక్షుడు పిట్టల రాములు,బిజెపి నాయకులు అశోక్ గౌడ్,నవపేట్ రవీందర్ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాతలావత్ శ్రీను, శివగళ్ళ సుమన్,ఏకుల అంజయ్య, ఎర్రగారి రమేష్,సారా వెంకటేష్ గౌడ్, ఏపూరి ఆనందం,మహేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటే నిర్బంధమా ?

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల విక్రయం నిలుపుదల చేయాలి**
**అరెస్టు చేసి జైలుకు పంపిన విద్యార్థి సంఘం నాయకులను బేషరతుగా విడుదల చేయాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సినీయర్ నాయకులు తోట నాగేశ్వరరావు**




ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర ) వైరా: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాని నిరసిస్తూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ధర్నా నేపథ్యంలో వైరా పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,సినీయర్ నాయకులు తోట నాగేశ్వరరావు,పట్టణ కమిటీ సభ్యులు తోట కృష్ణవేణి లను తెల్లవారు జామున ముందస్తు అరెస్టు చేశారు. వైరాలో అరెస్టు సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం సినీయర్ నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పోలీసులు అరెస్టు చేయడం సరికాదని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి ప్రపంచంలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ ,యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం విక్రయం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజల అత్యంత అనందం గా జరుపుకునే ఉగాది పండుగ రోజున భూములు స్వాధీనం కోసం ప్రభుత్వం జెసిబి,డ్రొజర్లు పంపి సదును చేయడం తో విద్యార్థులు యూనివర్సిటీ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్ని విక్రయం చేయవద్దు అని ఉద్యమం చేయడం తో విద్యార్థులు పైన అత్యంత క్రూరంగా దాడి చేసి అరెస్టు చేసి జైలుకు పంపారు అని ,వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని కోరారు

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

### బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్




మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) :కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖుడు, అంబేద్కర్ గారే తన గురువుగా భావించిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జన్మదిన రోజును ప్రభుత్వం అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం శ్రీనివాస్ సాగర్ కోరారు. ప్రెస్ క్లబ్ భవనం మహబూబ్ నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ తన జీవితాన్ని మొత్తం విద్య, అణగారిన వర్గాల కోసం అభ్యున్నతి కోసం కృషిచేసిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, భార్య సావిత్రిబాయి తో కలిసి భారత దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన పూలే, తన జీవితాన్ని మొత్తం బహుజనుల కొరకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.అటువంటి మహానుభావుని జయంతి రోజును ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి ఆరోజు మొత్తం కార్యక్రమాలు నిర్వహించి అతని గొప్పతనాన్ని అందరికీ తెలియజేసే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.రిటైర్డ్ డి ఈ ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని ఉద్దేశంతో సత్యశోధక్ అనే సంస్థను ఏర్పాటు చేసి అన్ని కులాలను, మతాలను భాగస్వామ్యం చేసి అన్నగారిన వర్గాల పక్షాన పోరాటం చేసిన మహాయోధుడు అన్నారు. అంతటి మహానుభావుని జన్మదినం రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి భీంపల్లి శ్రీకాంత్, రమేష్ గౌడ్,బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎన్. విజయకుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బంద్రవల్లి మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్, నరహరి తదితరులు పాల్గొన్నారు


## గొల్లగూడెం ఈద్గా కమిటీ చర్య అమానుషం

### ఇస్లాంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదు

ఖమ్మం ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర ): మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పై కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు చేసిన వివక్షాత్మక వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయి. ఈద్ వంటి పర్వదినాలు మతపరమైన గోడలను అధిగమించి, ప్రేమ, సామరస్యాన్ని పెంపొందించే సందర్భాలు. మతపరమైన వేడుకల్లో ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమే. మాజీ మంత్రి పువ్వాడ కూడా అదే భావనతో ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే చర్య. సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత చేసిన వ్యాఖ్యలు మాజీ మంత్రిని అవమానించిన తీరు సమాజం లో ఆలోచించుకునే లా ఉన్నాయి. ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది. ఎవరు ఎక్కడ ఉన్నా, మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు. ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుంది ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించాలి,ఆహ్వానించలనే చెపుతుంది.పువ్వాడ అజయ్ ఈద్గాలో పాల్గొనడం, ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలకు సమాన గౌరవం చూపే ప్రాంతం. , దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా, సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుంది. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియచేసుకుంటారు. కెపిఎస్జి సోషల్ మీడియా ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుంది. మతపరమైన విభజనల ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్న నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. తెలంగాణ ప్రజలు మాత్రం ఐక్యత, సామరస్యాన్ని కోరుకుంటారు. కెపిఎస్జి సోషల్ మీడియా తరుపున మేము స్పష్టంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి చెప్పదలచుకుంటున్నాం మతం, కులం అనే గోడలను దాటి ప్రతి పండుగను సంబరంగా జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పై చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ, జరిగిన సంఘటన కు బాధ్యత గా బహిరంగ చెప్పాలని డిమాండ్ చేస్తూ మత సామరస్యానికి అనుగుణంగా ఉండేలా రాజకీయ నాయకులు మెలగాలని హితవు పలుకుత, మాజీ మంత్రి ని అవమాన పరిచిన కాంగ్రెస్ నాయకుడి పై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తుందని సయ్యద్ మునీర్ ఆలం ప్రకటన చేశారు.

## హెచ్ సి యు భూములను అమ్మితే భావితరాల విద్యార్థుల జీవితాలను అందినట్లే

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్



పాలకవిడు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్ సి యు భూములను అమ్మడం అంటే భావితరాల విద్యార్థుల జీవితాలను అమ్మడమే అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు మంగళవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడం చాలా దుర్మార్గం అని అన్నారు భావితరాల విద్యార్థులకు ఈ నిర్ణయంతో వాళ్లు అక్కడ ఆశ్రమం కోల్పోతారు వాళ్ల చదువులను కోల్పోతారు విద్యార్థులు చాలా ప్రశాంతత వాతావరణంలో ఉండి చదువుకొనే యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ పార్టీ అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డారు మా యూనివర్సిటీ భూములను అమ్మొద్దు భావితరాల విద్యార్థుల బతుకులను చీకటిమయం చేయొద్దు అని చెప్పి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అడ్డుకుంనే యత్నం చేస్తే వాళ్ళను దయనీయంగా పోలీసులతో అరెస్టులు చేయించి మహిళలని కూడా చూడకుండా విద్యార్థుల మీద దాడులు చేసి వాళ్లను పోలీస్ స్టేషన్ కు తీసుకు పోయి నిర్బంధించడం చాలా దుర్మార్గం దీనిని మా బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన ఈ 400 ఎకరాల భూములను అమ్మకుండా హైకోర్టు నుంచి గాని సుప్రీంకోర్టు నుండి గాని స్టేలు తీసుకువచ్చి భావితరాల విద్యార్థుల జీవితాలను చీకటిమయం కాకుండా బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు , వీరబాబు ,సుదర్శన్, విజయ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళపై లైంగిక దాడికి పాల్పడిన ఆ 9 మంది యువకులను శిక్షించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 01: దైవదర్శనానికి వెళ్లిన మహిళ పై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన 9 మంది యువకులను కఠినంగా శిక్షించాలని నాగర్ కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం ,టీం సభ్యులు శివ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ ఘటన జరగడం దురదృష్టకరం ఓ మహిళ తన బంధువులతో కలిసి ఊరుకొండ మండలం ఊరుకొండ పేటలోని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామిని దైవ దర్శనం చేసుకున్న అనంతరం టెంపుల్ దగ్గర రాత్రి నిద్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మహిళా మూత్ర విసర్జన కోసం సమీప గుట్ట ప్రాంతంలోకి వెళ్ళగా ఆ ఆలయంలోఅక్కడే పని చేస్తున్న ఆలయ ఉద్యోగి ఆ మహిళను గమనిస్తూ తన స్నేహితులు మద్యం తాగుతున్నటువంటి యువకులకు మహిళా వస్తుందని సమాచారం ఇవ్వగా ఆ యువకులు బలవంతంగా ఆ సమీప నిర్మానుష ప్రాంతానికి ఆ మహిళను తీసుకెళ్లి లైంగికంగా దాడి చేశారు. అనంతరం అక్కడి నుండి యువకులు పరారయ్యారు. మహిళా బంధువులు సమీపంలోని పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేయగా పోలీసులు ఈ కేసును చాకచక్యంగా చేసి నిందితులను అరెస్టు చేశారు. పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు మా తీన్మార్ మల్లన్న టీం తరపున తెలియజేస్తున్నాం.యువత మద్యానికి గంజాయి కి బానిసలై ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ వారి కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తున్నారు. ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడితే ప్రభుత్వం వెంటనే స్పందించి చట్టపరమైన చర్య లు తీసుకొని శిక్షించాలని తీన్మార్ మల్లన్న టీం డిమాండ్ చేస్తూ ఆ బాధిత మహిళకు న్యాయం జరిగే వరకూ తీన్మార్ మల్లన్న టీం అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

## మది ఉప్పొంగిన శుభవేళ..

చేవెళ్ల,ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవర్ జయంతి శుభాకాంక్షలు. (1889 లో ఉగాది పర్వ దినం రోజున డాక్టర్ జి జన్మించారు ) హిందూ సంఘటన కోసం 1925లో విజయదశమి పర్వదినాన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను ప్రారంభించారు. నాడు వారు నాటిన మొక్క (ఆర్ఎస్ఎస్) నేడు మానుగా మారి, మహావృక్షమైంది. హిందువుల పాలిట కల్పవృక్షంగా సేవలందిస్తోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (100 సంవత్సరాలు) శతాబ్ది మహోత్సవాలు జరుపుకుంటున్న ఈ శుభ సమయాన నాగపూర్ లోని డాక్టర్ హెడ్గేవర్ స్మృతి వనం సందర్శించడం.. ఆ పరిసర పరిమళాలు ఆస్వాదించి, డాక్టర్ జీ సమాధిని స్పర్శించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. స్వయం సేవక్ గా ప్రతి ఒక్కరూ డాక్టర్ జి స్మృతి మందిరం సందర్శించాలనేది చిరకాల కోరికగా ఉంటుంది. బాల్య స్వయంసేవక్ గా.. ముఖ్య శిక్షక్ గా... సంఘ జీవితం ప్రారంభించిన నాకు ఆ కోరిక నెరవేరడం అమితానందం కలిగిస్తోంది. ఇటీవల కాలంలో విశ్వహిందూ పరిషత్ ప్రచార విభాగం జాతీయ సమావేశాలకు నాగపూర్ వెళ్లి , డాక్టర్ జి స్మృతి వనం స్పర్శించడం మహా అద్భుతంగా భావిస్తున్నాను. ఆ మజిలీ..మదిని పులకింపజేసే గొప్ప అనుభూతిని మిగిల్చిందని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి మంగళవారం 'విజన్ ఆంధ్ర' తో తన అనుభూతిని పంచుకున్నారు.

## ఏడవ గ్యారంటీకి సమాధి,నిర్బందలతో పాలన : నున్నా నాగేశ్వర్రావు

ఖమ్మం, ఏప్రియల్ 1 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణలో నిర్బంధాలు,అడ్డుగోడలు,అక్షలుండవు,ప్రజలకు అరు గ్యారంటీలతో పాటు 7 వ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని గొప్పగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఆచరణలో తెలంగాణలో నిర్బందల పాలన కొనసాగిస్తున్నాది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలాగే వివరించిందని, నా వివరించడం వల్ల ప్రజలకు దూరమైందని గుర్తు చేశారు. వారిలాగా మీరు కూడా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజలకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యల్లో పరిష్కారం కొరకు నిరసనలు తెలియజేయటం ప్రజాస్వామ్య హక్కు, వాటిని పోలీసుల ద్వారా అణిచి వేయడం, నిర్బంధించడం సిగ్గుచేటు. ఇలా వ్యవహరించడంలో మీకు TRS కు తేడా ఏమిటని విమర్శించారు. హైదారాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వంలాగా వ్యవరిస్తున్నది. ఉద్యమాలను, నిరసనలను,సమావేశాలను నిషేధిస్తూ ఉత్తర్వులివ్వడం, విద్యార్థులపై నిర్బందం ప్రయోగించడం,అక్రమ కేసులు పెట్టడం చేసింది. భూములను కాపాడుకోవడం కోసం సీపీఎం ఛలో యూనివర్శిటీ కి పిలుపునివ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి హైదారాబాద్ వెళుతున్న CPM, ప్రజా సంఘాల నాయకులను జిల్లా వ్యాప్తంగా ఈ రోజు తెల్లవారు జామున 3 గం.ల నుంచే ఇండ్లల్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం జరిగింది. ఈ నిర్బందాలతో ప్రజా ఉద్యమాలను అణిచివెస్తు ,ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం చేసే కుట్రలను విరమించుకొవాలి.HCU భూముల అమ్మకాలను నిలిపివేయాలి,సంస్థకే భూములు అప్పగించాలి.

# పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

## షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

షాద్ నగర్ (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా చరితను సృష్టించిందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఫరూక్ నగర్ (మొగిలి గిద్ద), కొత్తూరు, కొందుర్గు, కేశంపేట, చౌదరి గూడెం, నందిగామ, షాద్ నగర్ టౌన్ లలో "సన్న బియ్యం" పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాల సందర్భంగా మహిళలు ఆటపాటలతో అలరించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఘన స్వాగతాలు పలికారు. ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు, కేశంపేట, చౌదరి గూడెం, నందిగామ, షాద్ నగర్ టౌన్ లలో షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత, ఆయా మండలాల ఎమ్మార్వోలు చౌక ధర దుకాణాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. నియోజకవర్గంలో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ సుడిగాలి పర్యటన ద్వారా ఆయా ప్రాంతాల్లో పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. రెండు రోజుల కిందట హుజూర్‌నగర్ వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ ఇప్పుడు



నియోజకవర్గంలో కూడా ప్రారంభం అయ్యిందని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు. ప్రజల నుండి మహిళల నుండి కనివిని ఎరుగని రీతిలో మంచి స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుండటం విశేషం అన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకరం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షుడని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు శంకర్ పేర్కొన్నారు. ఉగాది, రంజాన్ పండగలను పురస్కరించుకొని ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం చేరవేసిన పౌర సరఫరాల శాఖ, మిగతా వాటికి దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేయనుందనీ గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీపై ప్రభుత్వం రూ.10,665 కోట్ల ఖర్చు పెట్టినా ఫలితం శూన్యం అని ఆ సంకల్పం నెరవేరడం లేదనీ పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు డీలర్లతో కుమ్మక్కై ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల దొడ్డు బియ్యం దారితప్పి కోళ్ల ఫారాలు, బీర్ల కంపెనీలు, హెూటళ్లు, తోపుడు ఇడ్లీ, దోసెల బండ్లకు చేరుతూ అవినీతి, అక్రమాలకు ఆలవాలం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంకురార్పణకు శ్రీకారం చుట్టిందనీ ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 2.85 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన అవకాశంతో రేషన్ కార్డు లేని కుటుంబాలు చేసుకున్న దరఖాస్తుల 30 లక్షల వరకు ఉన్నాయనీ, త్వరలో కొత్త రేషన్ కార్డు చేయాలని నిర్ణయించిన దృష్ట్యా సంఖ్య 3.10 కోట్లకు చేరనుందనీ ఫలితంగా 85 శాతం పేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయనున్నామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

### సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి



పాలేరు ఆర్సి ఏప్రిల్ 1 (విజన్ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

## హెచ్.బీ.కాలనీలో సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు.

కాప్రా/కీసర, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర ప్రతినిధి ):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మీర్ పెట్ హెచ్.బీ. కాలనీ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య పాల్గొన్నారు. హెచ్.బీ. కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ మల్లేశ్ గౌడ్ చౌక ధరల దుకాణంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయని ఉదయ్ కిరణ్, సురేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్ గౌడ్, భానురి నిక్కి, సురేష్, అనిల్, ఎస్. మల్లేష్, మల్లిఖార్జున్, జమ్మి, మహిళా కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సన్న బియ్యం కార్యక్రమం




కాప్రా/కీసర, ఏప్రిల్ 01,(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం, మంగళవారం నాడు కీసరలో లబ్ధిదారులకు అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న, మేడ్చల్ (మల్కాజ్ గిరి) జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు,కీసర మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎం.పీ.టీ.సి,భేలిదే రమేష్ గుప్తా, కీసర మండలం కాంగ్రెస్ పార్టీ మహిళ ఉప అధ్యక్షురాలు, కర్రే బాలమణి, పుట్ట శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ కూల్ వాటర్ మిషన్ ప్రారంభోత్సవం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 30: నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల్ ఆలేరు గ్రామా పంచాయతీ ఆధ్వర్యంలో ఫిల్టర్ కూల్ వాటర్ మిషన్ ప్రారంభోత్సవం. ఆలేరు గ్రామానికి చెందిన ప్రజలు ఎండాకాలం రావడం చేత కూల్ వాటర్ కావాలన్న ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని వర్గాల వారికి వాటరు ఉపయోగించుకునే విధంగా ఉంటుందని గ్రామపంచాయతీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రారంభోత్సవానికి ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వెంకటరమణ గౌడ్ , ఏ వెంకటస్వామి, డి పర్వతాలు, దర్మవర్ధన్, బి బాలయ్య పి హుస్సేన్, లింగం, గ్రామ పంచాయతీ కరోబార్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుందని

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు



నిర్మల్ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో జిల్లా కలెక్టర్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యం లో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో ఖానాపూర్ మండల కేంద్రంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, పాల్గొన్న అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు, తదితరులు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ రాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తులు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



నిజామాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (విజన్ఆంధ్ర): నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి పొందేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో నేరుగా దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను అన్ని ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నెంబర్ ను జత చేసి ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందించాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆఫ్ లైన్ విధానంలోనూ నేరుగా దరఖాస్తులు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అన్నారు.

అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సిబ్బంది సహకారం అందిస్తారని అన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

## గిరిజన యువత కోసం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 01: తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించడం జరిగిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హత మరియు ఆసక్తి కల గిరిజన నిరుద్యోగులు OBMMS ఆన్లైన్ పోర్టల్ https://tgobmmsnew. cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును అర్హత ప్రమాణాలు పథకాలు మరియు ఇతర వివరముల కొరకు https://tgobmms.cgg.gov.in వెబ్సైట్ నందు పొందుపరచబడినవి ఈ నమోదు ప్రక్రియ 14.4.2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

మరిన్ని వివరాల కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము నాగర్ కర్నూల్ జిల్లా నందు లేదా MPDO ఆఫీసు నందు సంప్రదించాలని తెలియజేశారు.

## సన్న బియ్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే : శ్రీకాంత్ గౌడ్



కాప్రా/కీసర,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): దేశంలో ఎక్కడ లేని విధంగా పేదప్రజల రేషన్ కార్డ్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ అన్నారు. నాచారం డివిజన్ లోని రేషన్ షాపుల వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పేదప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా 10 సంవత్సరాలు ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం బి అర్ ఎస్ ప్రభుత్వం.కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతీ హామీని నెరవేర్చుతూ పేద ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలలో దుష్ప్రచారం చేస్తున్నారు దీన్ని కాంగ్రెస్ నాయకులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా పాలనలో బీ.సీల.కు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, రైతుల రుణమాఫీ ఉద్యోగ కల్పన, ఇందిరమ్మ ఇల్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు



అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. కాబట్టి రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంది అని తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పథకాలు నాచారంలోని ప్రతి పేదవాడికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నేతలు జి.కృష్ణ రెడ్డి,వి.ప్రకాశ్ రెడ్డి,హెచ్.ఆర్. మోహన్,సెవ్దల్ వెంకటేష్, వి.మహేశ్ యాదవి, నూతులు రాజు,ఎం.రాజి రెడ్డి, భండారి రఘు, సునీల్ రెడ్డి, గొల్లం నరేశ్, చి.హెచ్.నరేశ్, జి.కె. క్రాంతి,బాలరాజ్,అబ్రహం ,దిలీప్,రాజశేఖర్, మొహమ్మద్ అజీమ్, యూసుఫ్ కుమార్, జి. శంకర్ గౌడ్, గద్దం శ్రీనివాస్, కుమార్, జావేద్, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, పాషా,రమేశ్,రేవంత్ సుజాత,లీలావతి,పూర్ణిమ, భారతమ్మ,జయ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని నేతలు అన్నారు.

## జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీలో సన్న బియ్యం పంపిణీ



పాలకవీడు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): దేశ చరిత్రలో కనివిని ఎరగని రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం పాలకీడు మండలం జాన్పహాడ్ దర్గా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య శోభన్, సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆదేశాల అనుసారం, గ్రామ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఆడోతు కళ్యాణి అలియాస్ భూక్య, సైదా, రాము, రాణి, నరేష్, మధు, తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ



పాలకవీడు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రారంభించిన రాష్ట్ర ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాలకవీడు మండల కేంద్రములో మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలంచర్వు బాల్ రెడ్డి, లు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్ రెడ్డి, ఎంపిటీసీ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, నాయకులు బుర్రి వెంకయ్య, బట్టు కమలాకర్ రెడ్డి, మేకల మట్టపల్లి, మాతంగి గురువయ్య, మీసాల జార్జి, కొమ్మగాని అచ్చమ్మ, కుక్కడపు అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న- సురకంటీ చిన్నా రెడ్డి





ఆర్మూర్, ఏప్రిల్ 01: ( విజన్ ఆంధ్ర ) రాష్ట్రప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మంగళవారం మండలంలోని చేపూర్, పల్లె రెండు గ్రామాలలో ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచెల చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పొందేల చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని అందరి సహకారంతో. సజావుగా విజయవంతం చేస్తామని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చేపూర్ పల్లె గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రామ్ సన్. మాజీ ఎంపిటీసీ జన్నేపల్లి గంగాధర్. ఉపాధ్యక్షులు ధర్మయ్య. చిట్యాల పోశెట్టి. విడిసి అధ్యక్షుడు ఎస్ రవి.ఆది సంతోష్. అరె రాజు. సాయ గౌడ్. దేవరాజ్. కొంపెల్లి సుధాకర్ లింబద్రిగౌడ్. కటికే లక్ష్మణ్ సోక్కం సంజీవ్. అజీమ్. తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీలో కేంద్రందే పెద్దవాట...

- బైంసాలో డ్రైనేజీల నిర్మాణానికి 16 కోట్ల కేంద్ర నిధులు..
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్

ముధోల్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం శుభసూచకమని, అయితే ఈ నిధుల్లో 90శాతం వాటా కేంద్రానిదేనని ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ అన్నారు,మంగళవారం బైంసా పట్టణంలోని అనసూయ పవార్ నగర్,కాలనీలో ప్రభుత్వం చేపట్టే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు,ప్రతి ఒక్కరైతుకు రైతు భరోసా ఇవ్వాలన్నారు,అదేవిధంగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ది దారులకు తులం బంగారం పంపిణీ చేయాలన్నారు,పెన్షన్ దారులకు 2000 రూపాయల నుంచి 4000 కు పెంచాలని డిమాండ్ చేశారు,అర్హులైన వృద్ధులకు,బీడీ కార్మికులకు, వితంతువులకు తక్షణమే పింఛన్ అందేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకుల పై ఉందన్నారు,నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తామని,ప్రజలు తనకు ఐదు సంవత్సరాల సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు,బైంసా లో డ్రైనేజ్ సిస్టం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా 16 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించేలా కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తీసుకురావాలన్నారు,అదేవిధంగా కేంద్రం ద్వారా రేషన్ కార్డులు ఇప్పించేందుకు తాము చొరవ చూపుతామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ తో పాటు అధికారులు,నాయకులు,పాల్గొన్నారు.

# కారు ఢీకొని యువకుడు మృతి



పేట్, బషీరాబాద్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)బీ ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుచిత్ర మహేంద్ర షోరూం దగ్గరలో చోటుచేసుకుంది. సురేందర్ రెడ్డి ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం తపన్ కుమార్ బెహరా వయస్సు (25)సం, లు, అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం Ts.08.HB.9004 పై వెళ్తుండగా వెనుక వైపు నుండి ఓ గుర్తు తెలియని కార్ ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న తపన్ కుమార్ బెహరా గాలిలోకి ఎగిరి రోడ్డు మధ్యలో ఉన్న భారీకేడ్స్ పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్ ...

## - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 ( విజన్ఆంధ్ర) : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న




విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేసినారు.

# మంచి వాళ్ళు తస్మాత్ జాగ్రత్తగా

( ఆకెళ్ళ విశ్వనాథ్ )

మన మంచితనాన్ని అసమర్ధతగా మార్చేస్తున్న నేటి సమాజం. ప్రపంచం అలాగే మన చుట్టూ ఉన్న సమాజం నేడు విచిత్రంగా మారి పోయింది, మంచికి దూరంగా వెళుతూ జాలి, దయలకు దూరం అవుతూ వింత పోకదాలను అలవాట్లను అలవరుచు కుంటూ చెడు దారిలో అడుగులు వేస్తోంది. ఈ పరిణామాలు రాబోయే తరాలను పక్కదారిలో నడిపింపజేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందరూ ఒకప్పుడు మంచితనంతో ఉన్న వారిని గౌరవించేవారు, ఆదర్శంగా తీసుకునేవారు. మరి ఇప్పుడు మంచితనాన్ని ఒక లోపంగా, వీక్‌నెస్‌గా చూస్తున్నారు. మంచి హృదయంతో ఎవరికైనా సహాయం చేయాలని మనస్ఫూర్తిగా అనుకుంటే, ఇందులో వీడికి ఏమి లాభం, అనే అనుమానంతోనే సమాజం స్పందిస్తోంది. ఎందుకంటే మనం గర్జించేవారిని మాత్రమే గౌరవించడం అలవాటు చేసుకున్నాం, మంచితనాన్ని చులకనగా చూడటం, అసమర్ధతగా చూడటం నేర్చుకుటున్నాం .ఇదే సమాజంలో నేడు జరుగుతోంది. ఎవరో కష్టాల్లో ఉన్నారంటే మనం స్పందించి ఏదైనా సహాయం చేద్దాం అని అనుకుంటే వీడికి ఏదో లాభం ఉంది అందుకే అడగకుండానే సహాయం చేస్తున్నాడనే పరిస్థితి వచ్చింది. సహాయం చేయమని అవసరమైన వారు అడగాలి, దానిని ఒక అవకాశంగా తీసుకోవాలని అందరిలో చెడు ఆలోచన వచ్చేసింది. మంచి మనస్సుతో స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు ఒచ్చి చేయాలనుకుంటే దీనిలో ఏదో స్వార్థం ఉంది అని అపవాదం, అనుమానం అందరిలో ఒచ్చేసింది. స్పందించే హృదయాలకు ప్రోత్సాహం కరువైయింది. ఈ రోజుల్లో ఒకరు బాధలో ఉంటే వారిని చూసి ఆనందించడమే అలవాటుగా మారింది. ఇంకొకరికి హాని చేయక పోవటమే నిజమైన సహాయం. అనుకో వలసి ఒస్తోంది. ఎందుకంటే స్పందించే హృదయాలు అవమానించ బడుతున్నాయి, నిందించ బడుతున్నాయి. నిస్వార్థంగా సహాయం చేయాలనుకునే వాళ్లు వెనుకడుగేస్తున్నారు. మంచితనం ఒక అసమర్ధతగా మారిపోయే ఈ ప్రపంచంలో, మనం మనుషులుగా అసలైన విలువలను కోల్పోవద్దు కానీ అలా ఉండగలుతున్నామా అన్నది పెద్ద ప్రశ్నగా నేడు మారింది. సహాయం చేసే మనసు ఉన్నవాళ్లు నిజమైన మానవత్వం ఉన్న మనుషులు పక్కన వాళ్ళు ఏమనుకున్నా వాళ్ళకి నచ్చిందే చేస్తూ ఉండాలి, అందుకే మన పెద్దలు చెబుతారు " మన మంచితనమే మనని ఎప్పుడూ కాపాడుతుంది " అని, అందుకే మంచి వాళ్ళు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే సహాయం చేయాలంటే అవమానాలను ఎదుర్కోవలసి వస్తోంది, అన్ని సార్లు ఆత్మాభిమానం వదులుకొని మంచి వైపే నిలబడాల్సి వస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మంచితనం, మానవత్వం, దయాగుణం ఉన్నవాడే నేడు నిజమైన మనిషి.

# ములుగు జిల్లా కళాకారుడు డా. శ్యామల్ నాయక్‌కు అరుదైన గౌరవ సన్మాన సత్కారం...

ములుగు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కేంద్రంగా 33 జిల్లాల రంగస్థల కళాకారుల సన్మాన కార్యక్రమం రవీంద్రభారతిలో కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు చిలపాక సదానందం అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు, ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి సాదు శ్యాంప్రసాద్ కార్యక్రమానికి హాజరై రాష్ట్రంలోని అన్ని జిల్లాల రంగస్థల, నాటక కళాకారులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో కలలను అభివృద్ధి పరచాలని, ప్రతి జిల్లా నుండి కార్యక్రమాలు జరపాలని, ఇట్టి కార్యక్రమాలకు జరిపే కళాకారులకు ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వాలని,సారధి కళాకారులలో రంగస్థలం కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అంతేకాకుండా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టి కళాకారులకు అందజేయాలని, దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలలో రంగస్థల కళాకారులకు ప్రదర్శనలు చేసే అవకాశం కల్పించాలని ఇట్టి విషయాలను లేక ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు అందించడం జరిగిందని దీనితో ఆయన






రంగస్థలం కళాకారులకు తగు సముచిత న్యాయం చేస్తానని తెలిపారని కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు సదానందం తెలిపారు. అనంతరం ములుగు జిల్లా రంగస్థల కళాకారుడు( ఘంటసాల పాటల ) ఆలాపకుడు డా. పోరిక శ్యామల్ నాయక్, బూసి కొండ రవీందర్, కళారంగ వ్యవస్థాపకులను ఘనంగా సన్మానించారు. పోరిక శ్యామల నాయక్ మాట్లాడుతూ.... ప్రభుత్వం కళాకారుల సేవలను వినియోగించుకోవాలని, దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అయితే, సమాజంలోని రుగ్మతలను ఆటపాటల ద్వారా తొలగించేది కళాకారులు అన్నారు. ప్రజలు బాధల్లో ఉన్నప్పుడు వారికి ఊరట కలిగించేది ఆట పాట లతోనని , దేశానికి రైతులు ఎంత ముఖ్యమో కళాకారులు కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు బాలాజీ, వరంగల్ సదానంద చారి, శర్మ తోపాటు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం



శేరిలింగంపల్లి (ఏప్రిల్1) విజన్ ఆంధ్ర : భారతి నగర్ డివిజన్ పరిధిలోని MIG కాలనీ కి చెందిన మెట్ట భాగ్యమ్మ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా(CMRF) ద్వారా మంజూరైన నేను 60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన CMRF చెక్కును బాధిత కుటుంబానికి అందచేసిన PAC చైర్మన్ ఆరెకపూడిగాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను CMRF ద్వారా ఆదుకు న్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయో గపడుతుంది అని ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజు ,నాయినేనీ చంద్రకాంత్ రావు,మారబోయిన రాజు యాదవ్,హరినాథ్, పురేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్ర మాన్ని బాలానగర్ ASO కళ్యాణ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన PAC చైర్మన్ ఆరెకపూడిగాంధీ. ఈ సందర్భంగా మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతోప్రతి "పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండి ప్రారంభించడం జరిగినది అని, ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టి ఫైడ్ బియ్యం లో ఐరన్ ,విటమిన్ బీ12, మరియు ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నవి అని, ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు మరియు అందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయి. కావున ఫోర్టి ఫైడ్ సన్న బియ్యం అందరూ తినండి ఆరోగ్యంగా ఉండండి అని తెలియచేసారు. పేదలు దొడ్డ బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగినది అని. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉండటం జరుగుతుంది అని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని , రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని , రేషన్ బియ్యం దుర్వి నియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,MD ఇబ్రహీం, ఎల్లం నాయుడు, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య, నర్సయ్య,లింగయ్య ,తిరుపతి, నరేష్ మరియు కాలనీ వాసులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది..

**పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..**
**ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ధి..**
**ఇచ్చిన మాట నెరవేర్చేందుక**

శేరిలింగంపల్లి ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచి తంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణం నందు పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందనిరాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా



సన్నబియ్యం అందించబోతోందని అన్నారు. నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని. ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ. 2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు. నేను నా ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్, ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హెచ్ సి యు భూములకు బదులు ప్రత్యామ్నాయంగా గాజులరామారం భూములను తీసుకోండి

## సిఎం రేవంత్ రెడ్డి కి సిపిఐ నాయకుల సూచన

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): హెచ్ సి యు భూములకు బదులు గాజులరామారంలో ఉన్న ప్రభుత్వ భూమిని తీసుకొని అభివృద్ధి చేయాలని కుత్బుల్లాపూర్ సిపిఐ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400ఎకరాల భూములను అభివృధి నిమ్మితం టిజీఐ ఐసికి కేటాయించాడన్ని అన్ని ప్రధానప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు,పర్యావరణ వేత్తలు అభ్యంతరం తెలుపుతుంటే మొండిగా పోవడం ప్రజా పాలన అనిపించుకోదని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ప్రజల్లో వ్యతిరేకత భావం ఏర్పడుతుందని కావున సిఎం ఆ నిర్ణయాన్ని వెనక్కితీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు. గచ్చిబౌలి, హైదరాబాద్ యూనివర్సిటీ ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలని వారు అన్నారు. అభివృద్ధి ఒక్క ప్రాంతంలోనే కేంద్రీకృతం కాకుండా నగర వ్యాప్తంగా చేస్తామని సిఎం హామీలు ఇచ్చి నేడు ఆలా చెయ్యకుండా ఒక ప్రాంతానికే పరిమితం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం తగదన్నారు. కావున సిఎం రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి అభివృద్ధి చేయాలన్నారు. అది నేడు భూ కబ్జాదారుల చేతిలో కబ్జాలకు గురై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని వారు తెలియజేశారు. కావున సీఎం రేవంత్ రెడ్డి గాజులరామారంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచాలని సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కలవాలన్నారు. గాజులరామారం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన తీసుకువచ్చి ఇక్కడి ప్రభుత్వ భూములలో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా పెట్టుబడులు గాజులరామారంకి వస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలుగా లాభ పడతారని అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

## - వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్

వనపర్తి జిల్లా ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం,రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం వారు విజన్ ఆంధ్ర దినపత్రికతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమం చేయడం ద్వారా నిరుపేదలైన బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుంది ప్రజా పాలనలో ఈ పథకం అందించిన సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సభ్యులందరికీ మరియు స్థానిక వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డికి అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ఐదోవారం కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం



జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ అంధ్ర) : ఐదోవారంమజ్జిగ పంపిణీ కార్యక్రమం యాధివిధిగా కొనసా గింది. జన్నారం మండల కేంద్రంలో యువ నా యకులు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గత 5 వారలుగా ప్రతి మంగళవారం రోజున చేస్తు న్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఈ వారం సైతం యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో వారసంత కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందం గా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ ,సామాజిక కార్యకర్త కొత్త శ్రీనివాస్ గుప్తా, యువ జన సంఘం నాయకులు కుమార్, గంగన్న యాద వ్, ప్రశాంత్, విజయ్, తిరుపతి తదితరులు పాల్గొ న్నారు.

# ఫిల్టర్ కూల్ వాటర్ మిషన్ ప్రారంభోత్సవం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 0 1నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల్ ఆలేరు గ్రామా పంచాయతీ ఆధ్వర్యంలో ఫిల్టర్ కూల్ వాటర్ మిషన్ ప్రారంభోత్సవం. ఆలేరు గ్రామానికి చెందిన ప్రజలు ఎండాకాలం రావడం చేత కూల్ వాటర్ కావాలన్న ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని అన్నివర్గాల వారికి వాటరు ఉపయోగించుకునే విధంగా ఉంటుందని గ్రామపంచాయతీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రారంభోత్సవానికి మాజీ ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ మారుపాకులజ్యోతి అమ్మ వెంకట్ రమణ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ పెబ్బేటి కర్ణాకర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డి పర్వతాలు , ఏ వెంకటస్వామి, , దర్మవర్దన్, బి బాలయ్య పి హుస్సేన్, డి అంజి, లింగం, డి రాములు గ్రామపంచాయతీ కరోబార్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సద్గురు ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం



కారేపల్లి,ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర)శ్రీ సద్గురు ఫౌండేషన్,పెద్దమ్మతల్లి సత్సంగంఆధ్వర్యంలో కారేపల్లిలోని బస్టాండ్ సెంటర్లో మంగళవారం ప్రారంభించారు.సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీరభద్రం ఆదేశాల మేరకు కారేపల్లిలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి భాస్కరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురుభక్తులు కావాలని,గురు బోధనలతో జీవన విధానం మెరుగుగా సాగుతుందన్నారు.భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైలవరపు సాయి భరత్,ఎర్ర నరసింహారావు, చిన్ని శ్రీనివాసరావు,సూర్యదేవర వెంకటేశ్వరరావు,ఆమంచి బిక్షపతి,చౌడవరపు రమేష్,వడ్డే సాయికిరణ్,సురేష్ బూబ్,మైలవరపు లావణ్య, చౌడవరపు కవిత,ఓరుగంటి మాధవిలత,మంజుల బూబ్,ఊర్మిళ బూబ్,కొమ్ము లలిత తదితరులు పాల్గొన్నారు.

# గ్యాంగ్ రేపిస్టులను కఠినంగా శిక్షించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 0 1 మంగళవారం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్షణాచారి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .బాల నరసింహ మాట్లాడుతూఊరుకొండ పేట ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళ పై ఎనిమిది మంది గ్యాంగ్ రేపిస్టులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా అరెస్టు చేసి కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శనివారం భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన వివాహిత మహిళ పవిత్ర స్థలమైన ఊరుకొండ పేటకు దైవ దర్శనానికి వస్తే 8 మంది పోకిరీలు ఆమెపై అత్యాచారం చేసి అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్య సమాజం న్యాయం తలదించుకునేలా వ్యవహరించిన దుర్మార్గులకు కఠినమైన శిక్ష విధించుటకు సత్వర న్యాయం అందించుటకు ప్రత్యేకమైన కోర్టు ఏర్పాటుచేసి సత్వరంగా విచారణ జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలనుసమీకరించి ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బండి లక్ష్మీపతి తన్నీరు మల్లయ్య కేసముల శివకృష్ణ గుండె కృష్ణయ్య శ్రీనివాసులు స్వామి సురేశ్ బాపనపల్లి పెద్ద భోందయ్య కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన నాను

## మండల సిపిఎం కార్యదర్శి నరేంద్ర



కారేపల్లి,ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర)పేదలపై పెత్తనం చేస్తున్న పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు ఫణంగా పెట్టిన కామ్రేడ్ మాలోత్ నాను ప్రతి కార్యకర్తకు మార్గదర్శకుడని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర కొనియాడారు.మంగళవారం సిపిఎం సీనియర్ నాయకులు,పోడు భూముల పోరాట యోధుడు మాలోతునాను 47వ వర్ధంతి చీమలపాడులో కార్యదర్శి యనమనగండ్ల రవి బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో కే నరేంద్ర మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో నాను పార్టీ కోసం,ప్రజల కోసం ఉద్యమం ప్రారంభించి 47 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆ కుటుంబం ఎర్రజెండా పట్టుకుని ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని అన్నారు. నాను నాయక్ త్యాగంతో పార్టీలో అనేకమంది పదవులు అనుభవించి పార్టీలు మారినప్పటికీ మాలోతు నాను ఆశయం ఇప్పటికీ అనుసరణీయమేనని పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరపకుండా ప్రజలను కులం,మతం,ప్రాంతం పేరుతో భావోద్వేగాలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగిపోతుందని,రైతు రుణమాఫీ కాలేదని కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల బ్యాంకులో తీసుకున్న అప్పులను రద్దు చేశారని,ఇందిరమ్మ ఇండ్లు పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని,రైతు భరోసా,గ్యాస్ సబ్సిడీ,ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు లబ్ధిదారులను సంఖ్య తగ్గించే కుట్ర జరుగుతుందన్నారు.మహిళలకు నెలకు 2500/-రూపాయల హామీ మరిచారని,సన్న బియ్యం ఇస్తున్న అని ప్రకటించిన ముఖ్యమంత్రి మిగతా నిత్యవసర సరుకులు ధరలు మండిపోతుంటే వాటిని రేషన్ షాపుల్లో ఎందుకు ఇవ్వరని డిమాండ్ చేశారు.ఉచిత బస్సు ప్రయాణానికి బస్సులు కరువయ్యాయని,ఈ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని,మాలోతు నాను ఆశయం ఈ దేశంలో సోషలిజం,కార్మిక వర్గ అధికారం సాధించవలసి ఉందని దానికై పోరాడటమే కమ్యూనిస్టులు కర్తవ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు, బాజుమల్లాయిగూడెం శాఖ కార్యదర్శి వల్లబోయిన కొండలరావు,సీనియర్ నాయకులు మన్యం బ్రహ్మయ్య,వాంకుడోత్ రామకోటి,నాను కుమారులు హనుమ,అరుణ్ కుమార్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి అరణ్య రోదన విడపడదు

**యూనివర్సిటి భూముల విషయంలో నిర్ణయం మార్చుకోవాలి**

**బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి డిమాండ్**

**యూనివర్సిటీ లో రాష్ట్ర బీజేవైఎం నేతల అరెస్ట్...పోలీస్ స్టేషన్ కు తరలింపు**



హైదరాబాద్,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ యూనివర్సిటీ లో అడవినంతాతుడిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తహతహలాడుతున్నదని, ప్రభుత్వానికి అరణ్య రోదన విడపడటం లేదని,యూనివర్సిటి భూముల విషయంలో నిర్ణయం మార్చుకోవాలి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి డిమాండ్ చేశారు.విద్యార్థులకు మద్దతుగా హైదరాబాద్ యూనివర్సిటీకి వెళ్ళిన రాష్ట్ర బీజేవైఎం నేతల అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఈ సంధర్భంగా సామల పవన్ రెడ్డిమాట్లాడుతూ 50 జేసీబీలు,500 మంది పోలీసులను పెట్టి రాత్రీ పగలూ తేడా లేకుండా యూనివర్సిటిలో విధ్వంసాన్ని కొనసాగిస్తున్నదన్నారు.మొన్న లగచర్ల.. నిన్న మూసీ. ఇప్పుడు హెచ్ సీయూ భూములపై రేవంత్ ప్రభుత్వం మొదటినుంచీ దాగుడుమూతలు ఆడుతున్నది. నిజాలనుదాస్తూ.. అబద్ధాలను వండివారుస్తున్నది. యూనివర్సిటీలో చెరువే లేదన్నరు. కానీ కళకళలాడుతున్నచెరువు కనిపిస్తున్నది. జంతుజాలం, అరుదైన వృక్షజాతులేవీ లేవన్నారు. కానీ, మందలుగా జింకలుకనిపిస్తున్నాయని నెమళ్ల అరుపులు వినిపిస్తున్నాయనియంత్రభూతం పదఘట్టన కింద పడి నలిగిన ఓజింక కళేబరమూ బయటపడిందన్నారు. 'గ్రీన్ లంగ్స్ఆఫ్ హైదరాబాద్ 'ను జేసీబీలు రౌద్రం చేస్తుంటేపశుపక్ష్యాదులు ప్రాణభయంతో చేస్తున్న అరుపులతో పరిసరాలన్నీ దద్దరిల్లుతున్నయన్నారు.ఇకనైనా విధ్వంసాన్ని అపివేయ్యాలన్నారు.అరెస్ట్ అయిన వారిలో పలువురు బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉన్నారు

# ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




ఖమ్మం ఏప్రిల్ 1 ( విజన్ ఆంధ్ర)ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ హృదయ్ స్కూల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం డిస్టి బొమ్మను దగ్నం చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం.తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హించించి రిమాండ్ చేయటం, విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘలనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులను 298 మందిని ఖమ్మం జిల్లాలో పలు మండల కేంద్రాలలో నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటి ఖండిసస్తుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుందనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా నాయకులు వినోద్, వినయ్, మనోజ్, లోకేష్, వెంకటేష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారబించిన ఎమ్మెల్యే



జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ అంధ్ర) : చౌకధరల దుకాణంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారబించారు. రాష్ట్ర ప్రభు త్వం తెల్ల రేషన్ కార్డులు కలిగిన వారికి చౌకధరల దుకాణాల ధ్వారా సన్నబియ్యం అందించడానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దానిలో భాగం గానే మంగళవారంరోజున జన్నారం మండలకేం ద్రంలోని జిసిసి చౌకధరల దుకాణంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ చేతుల తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉగాది కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా తెల్లరేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ హ యాంలోనే పేద ప్రజలకు మేలు జరుగుతోందని పే దలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలన్న సం కల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 50 రూపాయలు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన సన్న బియ్యాన్ని లబ్ధిదారు లకు ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎం పిడిఓ ఉమర్ షరీఫ్, కాంగ్రెస్ పారీ అధ్యక్షుడు ము జాఫర్ అలీ. సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం ల క్ష్మీనారాయణ, ఆర్ఐ గంగరాజు, అజర్, ఇంద్ర య్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బినవేని రాజన్న, గంగన్న డీలర్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానివి 5 కిలోలు రాష్ట్రానిది ఒక్క కిలో

**సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిది**

**6 కిలోలు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం**

**5 కిలోలు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు**

**బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ) : సొమ్ము కేంద్రాన్నిదైతే సోకు రాష్ట్ర ప్రభుత్వాన్నిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పూడూరు మండల పరిధిలోని గొంగుపల్లి గ్రామంలో గల చౌక ధరల దుకాణాన్ని సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసే ఆరు కిలోల సన్న బియ్యంలో ఐదు కిలోలు కేంద్రానివి, ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉన్నదన్నారు. ప్రతి ఇంటిలో సన్నబియ్యంతో అన్నం తినాలనేది ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యం అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిమ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్ అన్న, పూడూర్ మండల్ అధ్యక్షులు రాఘవేందర్, గొంగుపల్లి బూత్ అధ్యక్షులు మహేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరిచారి, బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, శక్తి కేంద్రం ఇంచార్జ్ సత్యన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ 1లో మండలవాసి అనిల్ కుమార్ కు 161వ ర్యాంకు



జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ అంధ్ర) : గ్రూప్ 1లో మండలవాసి అనిల్ కుమార్ 161వ ర్యాంకు సాధించాడు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన నగురు భాగ్యలక్ష్మి హరిదాస్ దంపతుల మూడవ కుమారుడు నగురు అనిల్ ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో 161 వ ర్యాంకు సాధించాడు. అనిల్ కుమార్ గత సంవ త్సరం విడుదలైన గ్రూప్ 4 ఫలితాలలో ర్యాంకు సాధించి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ కు నియమకమై వి ధులు నిర్వర్తిస్తున్నాడు.

# చేపూర్ పల్లె గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న సురకంటీ చిన్నా రెడ్డి




ఆర్మూర్, ఏప్రిల్ 01:( విజన్ ఆంధ్ర ) రాష్ట్రప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మంగళవారం మండలంలోని చేపూర్, పల్లె రెండు గ్రామాలలో ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచెల చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పొందేల చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని అందరి సహకారంతో. సజావుగా విజయవంతం చేస్తామని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చేపూర్ పల్లె గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రామ్ సన్. మాజీ ఎంపీటీసీ జన్నేపల్లి గంగాధర్. ఉపాధ్యక్షులు ధర్మయ్య. చిట్యాల పోశెట్టి. విడిసి అధ్యక్షుడు ఎస్ రవి.ఆది సంతోష్. అరె రాజు. సాయ గౌడ్. దేవరాజ్. కొంపెల్లి సుధాకర్ లింబద్రిగౌడ్. కటికే లక్ష్మణ్ సోక్కం సంజీవ్. అజీమ్. మురళి. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### దమ్మక్క పల్లి పల్లిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి మాధురి దేవేందర్ రెడ్డి

సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) ఏప్రిల్ 1మన ప్రియతమ మఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఎలక్షన్లో ఇచ్చిన హామీల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కొండపాక మండల కేంద్రంలో మరియు దమ్మకపల్లి లో ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా %ణజజదీ% చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి గారు మరియు దిలీప్ నాయక్ గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు గారు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్ యాదవ్ గారు, మాజీ ఎంపీపీ మంచాల కనక రాములు గారు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, అంబటి రాజు పంబాల సురేందర్ ఎర్ర నర్సింలు ఏర్పుల మల్లేశం, మాజీ వార్డ్ మెంబర్స్ మూగ నర్సింహులు, నర్సింలు, ఆరె భాస్కర్, రేపాక స్వామి ఏర్పుల కనక రాములు నల్ల మల్లేశం, ఎర్రమైన బాలు, నారాయణ, కోరమైన యాదయ్య, చిగురుపల్లి శేఖర్ మారమైన బాల్నర్స్ యాదవ్, ఆత్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, మరియు రేషన్ డీలర్స్ కోరమైన బాలమల్లు, లక్ష్మణ్, గజ బింకర్ శర్బన్లాల్, మరియు మీడియా మిత్రులు అధికారులు గ్రామస్తులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దోమకొండ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ ...



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (విజన్ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రం దోమకొండ లోని 19వ రేషన్ దుకాణంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షబ్బీర్ అలీ గారి ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ పేదవాడి కడుపునింపడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఖజానా దివాలా తీసినప్పటికీ ఇచ్చిన హామీ లన్నింటిని ఒక్కోటిగా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి ,మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారామ మధు, నాయకులు శంకర్ రెడ్డి ,నర్సారెడ్డి, శ్రీకాంత్, కోపరేటివ్ చైర్మన్ నాగరాజు రెడ్డి, రామస్వామి గౌడ్, శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, కొండ అంజయ్య, శమీ, నాగవరపు రాములు, పులబోయిన రమేష్ ,మరి శేఖర్, రాజేందర్,రాజు, బాల్రాజ్, నర్సింలు, నరేష్, నహీం ,కలీం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర)ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హన్మకొండ 62 వ డివిజన్ సోమిడి కార్పొరేటర్ జక్కుల రవీందర్ మరియు 63 వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలితో కలిసి లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని..అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, డివిజన్ అల్యక్షుడు పలడుగుల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, మహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, బైరబోయిన రమేష్, క్రాంతి భరత్, జక్కుల నవీన్, జయ రావు, బుర్ర బాబు రావు, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి తాటికొండ గ్రామానికి విచ్చేసిన జిఎంఆర్ గారికి ఘన స్వాగతం పలికిన తాటికొండ గ్రామ ప్రజలు. సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేసిన తాటికొండ మహిళలు, గ్రామస్తులు.భూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన దేవరకద్రశ జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగాఎమ్మెల్యే జియంఆ మాట్లాడుతూ. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ...ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష.ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి, రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీది - దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదిపండుగనాడే కాదు..పేదలు ప్రతిరోజూ సన్న బియ్యం తినాలన్నా సంకల్పంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టాంమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే



ప్రారంభించాంఒక్క తాటికొండ గ్రామంలోనే రైతులకు 2కోట్ల 72లక్షల93980 రూపాయల రుణమాఫీ చేసాం. 629 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 180 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్ ఇస్తున్నాము. 51 మంది రైతులకు 10 లక్షల 40 వేల రూపాయల వరి పంటకు సంబంధించిన బోనస్ చెల్లింపులు చేశాము. 1223 రైతులకు 1కోటి61 లక్షల రూపాయల రైతు భరోసా వారి అకౌంట్ లలో వేశాం, 187 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం.బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించాం... అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 58000 వేల ఉద్యోగాలు ఇచ్చాము.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగుతుంది, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ లు పెట్టుకోవచ్చు, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుంది.మాజీ ఎమ్మెల్యే అక్రమంగా కోట్ రూపాయలు ఆర్జించాడే కానీ తాటికొండ గ్రామానికి మాజీ ఎమ్మెల్యే చేసిందేమీ లేదు... తాటికొండ గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.రాష్ట్రాన్ని దోచుకుని, అప్పులు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం చిప్ప చేతికిచ్చింది అయినా ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు.నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్నాం, ఆశీర్వదించండి అండగా ఉండండి. తదనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్

## ఏప్రిల్ 2 నుంచి సన్న రకం బియ్యం సరఫరా

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు

వనపర్తి జిల్లా ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఏప్రిల్ 2 నుండి వనపర్తి జిల్లాలో తెల్ల రేషన్ కార్డుల వారికి చౌక ధర దుకాణాల నుండి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లాలోని ఆయా నియోజకర్గాల్లో స్థానిక శాసన సభ్యులు చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం బియ్యం ఉచితంగా ఇవ్వనున్నారు. దీనికోసం జిల్లాలో 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుంది. బుధవారం నుండి జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ చేయుటకు అవసరమైన ధాన్యం నిల్వలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని తెల్ల



రేషన్ కార్డు కుటుంబాలు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న ఉచిత సన్న రకం బియ్యాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నిరుపేదల కడుపు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

### పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ చేసిన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మేడిపల్లి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : నిరుపేదల కడుపు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఫీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఫీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని,ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం తగదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిందేమి లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్,కాంగ్రెస్ నాయకులు వంగూరి పరమేష్,కొల్తూరి సాయి,ఉమేష్ రెడ్డి,జోగు సోమయ్య, మహేశ్వరప్ప, సాయి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను కూని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



వనపర్తి జిల్లా ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ %ఎజఖ% 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి. నారాయణ తీవ్రంగా ఖండించారు.మంగళవారం బిజెపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదవ నిజాం పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.గతంలో అనేక సార్లు ప్రభుత్వం భూ వేలాలను ప్రత్యక్షంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ కారణం చేత యూనివర్సిటీ భూములను వేలం వేస్తున్నారని విమర్శించారు.దేవాలయాల లాంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం కాకుండా,వేలం వేస్తూ విద్యా వ్యవస్థను కూని చేస్తున్నారని అన్నారు.యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై రేవంత్ రెడ్డి పోలీసులను పెట్టి అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్ బాబు యూనివర్సిటీలో ఒక్క ఇంచ్ కూడా అమ్మమని చెప్పిన వెంటనే రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం వెనక మతలబ్ ఏంటని ప్రశ్నించారు.వెంటనే యూనివర్సిటీ భూ వేలాన్ని ఆపి వేయాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసి యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు అనేక ఉద్యమాలు చేపడుతుందని అన్నారు.అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను బిజెపి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు ముపూరి చిన్నయ్య పాల్గొన్నారు.

## కోటయ్య గూడెం జగన్న తండా వాగుపై వంతెన నిర్మాణం రహదారి నిర్మించాలి



నేరేడుచర్ల ఏప్రిల్ 01 విజన్ ఆంధ్ర కోటయ్య గూడెం, జగన్న తండా గ్రామాల మధ్య ఏళ్ల తరబడి వాగు పై వంతెన లేక రహదారి లేక ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారు వివరాల్లోకి వెళితే నేరేడుచర్ల మండలం కోటయ్య గూడెం గ్రామం నుండి జగన్న తండా వెళ్లేదారిలో పురాతన కాలం నుండి వాగు ప్రవహిస్తోంది దిర్శించర్ల చెరువు నీరు నరసయ్యగూడెం వాగునీరు వరద నీరు వర్షాకాలంలో వాగు గుండా పది అడుగుల ఎత్తు మీద ప్రవహిస్తూ రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగిస్తుంది అలాంటి వాగుపై వంతెన లేకపోవడం రైతులు నిత్యం వ్యవసాయ పనుల మీద తిరుగుతూ ఉంటారు కాబట్టి వారికి రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని దీనిపై ఎన్నిసార్లు అధికారులకు మరియు కోటయ్య గూడెం సందర్శించిన మంత్రులకు ఎమ్మెల్యేలకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందనిరెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరద సమయంలో గ్రామ ప్రజలు రాకపోకల కోసం దిర్శించర్ల చిట్టిప్పు వారి గూడెం ,ముత్యాలమ్మ కుంట, నుండి ప్రజలు రైతులు నిత్యవసర అవసరాలకోసం నేరేడుచర్లకు వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే వాగుపై వంతెన ఏర్పాటు రహదారి నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 ( విజన్ ఆంధ్ర )ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హన్మకొండ 5 వ డివిజన్ రెడ్డి కాలని %డ% 57 వ డివిజన్ గోకుల్ నగర్ లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని..అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు రమేష్ ,బంక సంపత్ యాదవ్, అనిత బత్తిని మహేందర్ పాల్గొన్నారు.

## ఆహార భద్రతలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర)పేద ప్రజల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం సంగెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.చారిత్రక పుట్టలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ



చేస్తున్నామన్నారు. 10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## పేదలు కడుపునింపేందుకే సన్న బియ్యం పంపిణీ

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మేయర్,కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సన్న బియ్యం పంపిణీ అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్లకార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ నగర కేంద్రంలో మంగళవారం మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ



కార్పోరేటర్ పోగుల నర్సింహ్మరెడ్డి,నాయకులతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీతో పాటు రాబోవు రోజుల్లో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా మరిన్ని సరుకులు పంపిణీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజల సంక్షేమేనని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, కీసరగుట్ట డైరెక్టర్ రాపోలు శంకరయ్య,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్, సీనియర్ నాయకులు పొద్దుటూరి నర్సింగరావు గుప్తా,దేవరకొండ వీరాచారి,బొమ్మక్ రమేష్,దానగళ్ళ యాదగిరి,పులకండ్ల జంగారెడ్డి, హరినాథ్ రెడ్డి, నత్తి మైసయ్య, జ్ఞానేశ్వర్,రాపోలు ఉపేందర్,పొన్నం సాయి గౌడ్,శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని




వనపర్తి జిల్లా ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు మంగళవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు మైనర్ బాలికలు అంగీకరించి చేసుకున్న పెళ్లిలు చట్ట ప్రకారం చెల్లవు అని పెళ్లి చేసుకున్న వ్యక్తిపై ఫోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు అవుతుందని. అదేవిధంగా మైనర్ బాలిక అనుమతితో శారీరకంగా కలిసిన అత్యాచారం కింద కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు. అదేవిధంగా బాల్యవివాహాల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమాలలో సఖి లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## మానవత్వం చూపిన కామారెడ్డి పట్టణ పోలీస్ లు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి రోడ్ పై గాయాలతో పడి ఉండగా, అతడిని గమనించిన బ్లూ కోల్ట్ సిబ్బంది నర్సింలు, వెంకటేష్ లు వెంటనే స్పందించి, అతనికి ప్రాథమిక చికిత్స చేసి, తగిన సపర్యలు చేసిన అనంతరం అతడిని ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్లి చికిత్స చేయించారు

# దేశంలోనే సన్నబియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




కరీంనగర్, ఏప్రిల్ 1 ( విజన్ఆంధ్ర ప్రతినిధి): భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయమన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే



ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 1: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్‌ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్నిఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సీనియర్ నాయకులు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాల్లో 22 ర్యాంకు సాధించిన శీలం మేఘ

### అభినందించిన కుటుంబ సభ్యులు



ములుగు ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు పట్టణానికి చెందిన శీలం రఘువీర్ శ్రీదేవిల కుమార్తె శీలం మేఘ గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ 22, జోనల్ రాంక్ 12 సాధించి మంచి ప్రతిభ చాటడంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ములుగు పట్టణానికి చెందిన మాజీ ఎస్బిహెచ్ సెక్యూరిటీ గార్డ్ దివంగత శీలం పాపారావు, ములుగు గ్రామపంచాయతీ మాజీ ఈవో దివంగత చాతరాజు వెంకటేశ్వర్లు మనమరాలు శీలం మేఘ మంచి ప్రతిభ కనబరిచి ర్యాంక్ సాధించినందుకు ములుగు పట్టణ వాసులతోపాటు ప్రేమనగర్ గ్రామస్తులు అభినందిస్తున్నారు. మేఘ గ్రూప్ వన్ లో మంచి ర్యాంక్ సాధించి ఆ కుటుంబానికి ములుగు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అభినందనలు తెలుపుతున్నారు.

# జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

### -పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా నాయకులు

### -పాలకుర్తి, కన్నాయిపల్లి, ఖిలాషాపురం గ్రామాల్లో బియ్యం పంపిణీ





జనగామ ప్రతినిధి, (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైంది. పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాలకుర్తిలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అదేవిధంగా రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లోనే శ్రవణ్ కుమార్ తదితరులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇకపోతే ఖిలాషాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చీమల కుమార్ నేతృత్వంలో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉగాది కానుకగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందని వారు అన్నారు. కన్నాయిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పగిడిపాల అశోక్,మాజీ సర్పంచ్ నలుగురి ఉపేందర్,మాజీ వార్డ్ మెంబర్ పొన్నం కుమార్,సేరి సోమిరెడ్డి, భాష పాక కుమార్,మంతపురి అనిల్ కన్న సోమయ్య, మల్కాపురం అశోక్,బత్తిని సతీష్,దాసరి భాస్కర్, కళావతి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖిలాషాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద రమేష్,జీడికొండ రాజకుమార్,మాజీ సర్పంచ్ లు ముప్పిడి శ్రీధర్ అల్లిబిల్లి నరసయ్య,మాజీ ఎంపిటిసి అల్లిబిల్లి కృష్ణ,మేడిపల్లి వెంకన్న, చిట కోయిల హరీష్,మంగు రామకృష్ణ బక్కరాజు,దేవరాయ సతీష్ కార్తీక్ గ్రామ పార్టీ ప్రధాన అంగిరేకుల సారయ్య, తాడూరు నరసయ్య,ఆలేటి రాములు,మస్సీ జ్యోతి, పానుగంటి సరిత, పానుగంటి విజయ,షాగ కళ, పూలమ్మ,చీమల పద్మ చీమల రాజమ్మ మేడిపల్లి లత కాసు రజిత, కాగితాల ఉప్పలయ్య మంద వెంకటస్వామి,మసి చంద్రమౌళి,శివరాత్రి యాదగిరి,గాదె సంపత్ రేషన్ డీలర్ల చెవ్వ,శ్రీనివాస, పుప్పాల సోమ లక్ష్మీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్







కరీంనగర్,ఏప్రిల్ 1 ( విజన్ఆంధ్ర ప్రతినిధి): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని త్రీ టౌన్, మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయ పాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి,మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణ మాదిగ యూపీ,బీహార్ లో ఉద్యమం చేయాలి : డాక్టర్ పిడమర్తి రవి

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపైనే దృష్టి పెడుతున్న కృష్ణ మాదిగ: డాక్టర్ మీసాల మల్లేష్





కృష్ణ మాదిగ ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలో ఎస్సి వర్గీకరణ ఉద్యమం చేయాలని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండల కేంద్రంలో, మరియు భువనగిరి నియోజకవర్గ కేంద్రం లో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి మండలి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేశం గారి ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరై మిఠాయిలు పంచి వర్గీకరణ సంబరాలు చేసుకున్నారు అనంతరం పిడమర్తి రవి మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రా లను వర్గీకరణ ఉద్యమం ఉధృతం చేయాలని ఉన్నారు. ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టులో వర్గీకరణకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంప్లేడ్ అయ్యారు అని,తెలంగాణ రాష్ట్రంలో మాదిగలతో 9.75% రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీక రణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టి పాలభిషేకం చేయడం ఎంఆర్పిఎస్ నాయకుల అవివేకం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగలకు ఆశించిన న్యాయం జరగలేదని ఆంధ్రప్రదేశ్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరగడం కృష్ణ మాదిగ వల్లనే అని అన్నారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి కృష్ణ మాదిగ కుట్రలు చేయడం సరికాదు అని బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలో వర్గీకరణ ఉద్యమం కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఉధృతం చేయాలని అన్నారు. మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వర్గీకరణ విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు బక్కనే నర్సింగారావు, ఘట్కేసర్ మాజీ కౌన్సిలర్ కడుపుల్లా మల్లేష్, BSF రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్,గుజ్జ కుంట నరసింహ MRPS నాయకులు, ఎడ్ల బాలయ్య, మీసాల రాజేష్, పి .రాములు, జోగు గణేష్, శ్రీను, ఈరిటం శ్రీనివాస్, కడుపుల్లా రాజు తదితరులు పాల్గొన్నారు

# బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బెట్టింగ్, గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు : ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర): యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, IPL బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీకిరణ్ ఖరే IPS తెలిపారు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే IPL క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. IPL బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# విద్యాలయాల భూములను అమ్ముకుంటామంటే బీజేపీ ఊరుకోదు

### హెచ్ సి యు వెళ్తున్న బిజెపి ఎమ్మెల్యేల అరెస్ట్ కాంగ్రెస్ నియంతృత్వానికి పరాకాష్ట



కొల్లాపూర్ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): మంగళవారం స్థానిక పెంట్లవెల్లి పోలీసులు పెంట్లవెల్లి మండల కేంద్రంలోనూ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మూలే భరత్ చంద్ర,జిల్లా కౌన్సిల్ సభ్యులు మూలే వెంకటేష్,మండల నాయకులు కొత్తపేట కురుమూర్తిలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో ఉద్య మాలను ఆపలేరనీ స్పష్టీకరణ. హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ (హెచ్ సి యు) భూములను కాపాడుకునేందుకు విద్యార్థులు పోరాటం చేస్తుంటే వారిపై లాఠీలు ఝులిపించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కనీసం ఆడపిల్లలు అని చూడకుండా పశువులను లాకెళ్ళినట్టు లాకెళ్ళిన రేవంత్ రెడ్డి సర్కార్ సిగ్గుతో తల దించుకోవాలి. పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు యూనివర్శిటీకి వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్యేలను,నాయకులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని వాళ్ళ అన్నారు. అదేవిధంగా చెట్లు నరికేస్తూ, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రశ్నించేవారిని గృహ నిర్బంధం చేస్తున్న కాంగ్రెస్ వైఖరి ఎమర్జెన్సీ చీకటి రోజులని గుర్తు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉన్నారు.

# గ్యాంగ్ రేపిస్టులను కఠినంగా శిక్షించాలి

### డి. ఈశ్వర్ సిపిఎం జిల్లా నాయకులు



కొల్లాపూర్ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం పెంట్లవెల్లి మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ, ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళ పై ఎనిమిది మంది అత్యాచారానికి పాల్పడి నటువంటి గ్యాంగ్ రేపిస్టులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా అరెస్టు చేసి చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శనివారం భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన వివాహిత మహిళ పవిత్ర స్థలమైన ఊరుకొండ పేటకు దైవ దర్శనానికి వస్తే 8 మంది పోకిరీలు ఆమెపై అత్యాచారం చేసి అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్య సమాజం న్యాయం తలదించుకునేలా వ్యవహరించిన దుర్మార్గులకు కఠినమైన శిక్ష విధించాలని ఆయన కోరారు. లేకుంటే మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కురుమయ్య, తిమ్మ స్వామి, గోవిందమ్మ, రాము, అబ్దుల్లా, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.